


**అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత**
ప్రథమ అధ్యక్షత్వములోని మొదటి సలహాదారులు

# సబ్బాతు దినమున కృతజ్ఞత

కడవరి దిన పరిశుద్ధులకు, సబ్బాతు కృతజ్ఞత మరియు ప్రేమ యొక్క దినము.

నా ప్రియమైన సహోదర, సహోదరిలారా, యేసు క్రీస్తు యొక్క కడవరి దిన పరిశుద్ధుల సంఘములో ప్రపంచమంతటా మీరు విస్తరించియున్నారు. ఈ సబ్బాతు దినమున సమావేశములో మాట్లాడమని అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ నన్ను అడిగినందుకు నేను కృతజ్ఞత కలిగియున్నాను. పరిశుద్ధాత్మ నా మాటలను మీ హృదయాలలోనికి తీసుకొనివెళ్ళాలని నేను ప్రార్థిస్తున్నాను.

ఈరోజు హృదయము యొక్క భావనల గురించి మాట్లాడాలని నేను కోరుతున్నాను. నేను దృష్టిసారించే ఒకటి కృతజ్ఞత—ప్రత్యేకంగా సబ్బాతు దినమున.

మనము అనేక విషయాల కొరకు కృతజ్ఞతను భావిస్తాము: ఒక క్రొత్తవాని నుండి దయ, మనము ఆకలిగొన్నప్పుడు భోజనము, తుఫాను రేగినప్పుడు మన తలలపై పొడిగా ఉన్న ఇల్లు ఉన్నప్పుడు, విరిగిన ఎముక బాగైనప్పుడు, మరియు క్రొత్తగా పుట్టిన బిడ్డ యొక్క ఆరోగ్యకరమైన ఏడుపు. మనలో అనేకులు అటువంటి క్షణములందు కృతజ్ఞతను భావించుటను గుర్తుంచుకుంటారు.

కడవరి దిన పరిశుద్ధులకు, సబ్బాతు అటువంటి క్షణము, వాస్తవానికి కృతజ్ఞత మరియు ప్రేమ యొక్క దినము. 1831 మిస్సోరి, జాక్సన్ కౌంటీలో వారి ప్రార్థనలు మరియు కృతజ్ఞతలు పరలోకమువైపు నడిపించబడాలని ప్రభువు పరిశుద్ధులను సూచించాడు. ప్రాచీన పరిశుద్ధులు సబ్బాతును ఎలా ఆచరించాలి మరియు ఎలా ఉపవాసముండి ప్రార్థించాలో బయల్పాటు ఇవ్వబడ్డారు.[1]

వారు, మరియు మనము సబ్బాతును ఎలా ఆరాధించాలో మరియు కృతజ్ఞత తెలపాలో చెప్పబడ్డాము. మీరు చెప్పగలిగినట్లుగా, అతి ముఖ్యమైనదేమనగా, వరములు ఇచ్చు వారి కొరకు మనము అనుభవించు ప్రేమ. సబ్బాతున ఎలా కృతజ్ఞత తెలపాలి మరియు ఎలా ప్రేమించాలో ప్రభువు యొక్క మాటలు ఇక్కడున్నాయి:

"ఈవిధంగా చెప్పుచూ, నేను వారికి ఒక ఆజ్ఞ ఇచ్చాను: మీ దేవుడైన ప్రభువును మీ పూర్ణ హృదయము, మనస్సు మరియు బలముతో ప్రేమించుము మరియు యేసు క్రీస్తు నామములో మీరు ఆయనకు సేవ చేయుము. . .

"సమస్త విషయాలందు దేవుడైన ప్రభువుకు కృతజ్ఞత తెలుపుము.

"మీ దేవుడైన ప్రభువుకు నీతియందు బలిని అర్పించుము, విరిగిన హృదయము మరియు నలిగిన ఆత్మను కూడ."[2]

మరియు తరువాత వరములను ఇచ్చువారిగా పరలోక తండ్రి మరియు యేసుక్రీస్తుకు మనము కృతజ్ఞత చెల్లించుటకు విఫలమైతే అపాయమును గూర్చి ప్రభువు హెచ్చరిస్తూ కొనసాగించాడు: "అన్ని విషయములందు ఆయన హస్తమును ఒప్పుకొనక, మరియు ఆయన ఆజ్ఞలకు లోబడనివారిని తప్ప మనుష్యుడు దేనియందు దేవునికి కోపము తెప్పించడు, లేక దేనికి వ్యతిరేకంగా ఆయన ఆగ్రహము రగులుకొనదు."[3]

వినుచున్న మీలో అనేకులు ఇదివరకే దేవుని దీవెనల కొరకు జ్ఞాపకముంచుకొనుటకు మరియు కృతజ్ఞతలు తెలుపు దినముగా సబ్బాతుదినములో ఆనందమును కనుగొన్నారు. మనకు పరిచయమైన పాట మీకు గుర్తున్నది:

జీవితపు అలలపై మీరు తుఫానుగాలికి
　కొట్టుకొనిపోయినప్పుడు,

అంతా నష్టపోయామని ఆలోచిస్తూ
మీరు నిరాశ చెందినప్పుడు,
మీ అనేక దీవెనలను లెక్కించుము;
ఒకదాని తరువాత ఒకటి
పేర్కొనుము,
ప్రభువు మీకు చేసినది మీకు
ఆశ్చర్యము కలిగించును.

ఒకదాని తరువాత ఒకటి పేర్కొనుము.
దీవెనలను లెక్కించుము;
దేవుడు చేసిన దానిని చూడుము. . . .
దేవుడు చేసిన దానిని చూడుము. . . .

సంరక్షణా భారముతో మీరు ఎప్పుడైనా
భారభరితులయ్యారా?
మోయుటకు మీరు పిలవబడిన సిలువ
భారముగా కనబడుచున్నదా?
దీవెనలను లెక్కించుము; ప్రతీ
అనుమానము ఎగిరిపోవును,
రోజులు గడుస్తుండగా మీరు పాడుతూ
ఉంటారు.[4]

సంరక్షణా భారముతో భారముగా భావించు విశ్వాసులైన కడవరి దిన పరిశుద్ధుల నుండి నాకు ఉత్తరాలు వస్తాయి మరియు సందర్శించుటకు వస్తారు. కొందరికి, కనీసము వారికి అంతా కోల్పోయామనే దగ్గర భావన కలిగియుంటారు. సబ్బాతున కృతజ్ఞతగా ఉండుట గురించి నేను చెప్పేది, అనుమానములు ఎరిగిపోవుటకు మరియు మీ హృదయాలలో, పాడుటను ప్రారంభించుటకు సహాయకరముగా ఉంటాయని నేనాశిస్తున్నాను మరియు ప్రార్థిస్తున్నాను.

మనము కృతజ్ఞత కలిగియుండగల ఒక దీవెన మీరసలు సంస్కార సమావేశములో ఆయన నామములో ఆయన శిష్యులలో ఒకరు లేక ఇద్దరు కంటె ఎక్కువ కూడుకొనియున్నారు. కొందరు తమ మంచముల నుండి పైకి లేవలేక ఇంటివద్దే ఉన్నారు. కొందరు మనము ఉన్న చోట ఉండాలనే కోరుకున్నారు కాని బదులుగా వారు హాస్పిటల్‌లో పనిచేస్తూ మరియు ప్రజలకు భద్రతనిస్తూ లేక ఏదైనా ఎడారి లేక అడవిలో తమ స్వంత ప్రాణమును అపాయములో ఉంచుకొని మనల్ని కాపాడుటకు ఉన్నారు. వాస్తవానికి, మరొక పరిశుద్ధునితో కలిసి కూడుకొని మరియు సంస్కారమును తీసుకొనగలిగినప్పుడు, దేవుని యొక్క దయ కొరకు కృతజ్ఞతను మరియు ప్రేమను భావించుటకు మనకు సహాయపడును.

ప్రవక్త జోసఫ్ స్మిత్ మరియు పునఃస్థాపించబడిన సువార్త వలన, మనము లెక్కించగల మరొక దీవెన ప్రతీవారము సిద్ధపరచి, దీవించి మరియు దేవుని యొక్క అధికారిక సేవకులచేత అందిచబడిన—సంస్కారమును తీసుకొనే అవకాశము. అధికారమివ్వబడిన ఆ యాజకత్వ నాయకులచేత అర్పించబడిన సంస్కార ప్రార్థనల యొక్క మాటలు, మన పరలోక తండ్రిచేత గౌరవింపబడినవని పరిశుద్ధాత్మ మనకు నిర్ధారించినప్పుడు మనము కృతజ్ఞత కలిగియుండగలము.

మనము లెక్కించగల దీవెనలన్నిటిలో, ఇప్పటివరకు మిక్కలి గొప్పది, మనము సంస్కారము తీసుకొన్నప్పుడు వచ్చు క్షమాపణా భావన. మనము రక్షకుని కొరకు గొప్ప ప్రేమను మరియు కృతజ్ఞతను భావిస్తాము, ఆయన అంతములేని ప్రాయశ్చిత్తము మనము పాపమునుండి శుద్ధి చేయబడుటను సాధ్యపరచింది. రొట్టెను మరియు నీటిని మనము తీసుకొన్నప్పుడు, ఆయన మన కోసం బాధింపబడ్డాడని మనము గుర్తుచేసుకుంటాము. ఆయన మన కొరకు చేసిన దాని కొరకు మనము కృతజ్ఞతను భావించినప్పుడు, మన కొరకు ఆయన ప్రేమను మరియు ఆయన కొరకు మన ప్రేమను మనము అనుభూతి చెందుతాము.

మనము పొందు ప్రేమ యొక్క దీవెన "ఎల్లప్పుడు ఆయనను జ్ఞాపకముంచుకొనుటకు,"[5] ఆజ్ఞను పాటించుటను మనకు సులభతరము చేయును. నా వలె మీరు కూడ ప్రేమ మరియు కృతజ్ఞతను భావించవచ్చు, ఏలయనగా, మనము చేసిన నిబంధనలకు మనము విశ్వాసముగా నిలిచియున్నప్పుడు పరిశుద్ధాత్మ ఎల్లప్పుడు మనతో ఉండునని పరలోక తండ్రి వాగ్దానమిచ్చారు. ప్రతీ ఆదివారము మనము ఆ దీవెనలను లెక్కించవచ్చును మరియు కృతజ్ఞతను భావించగలము.

పరలోక తండ్రి యొక్క పిల్లలను ప్రేమించి మరియు సేవ చేయుటకు బాప్తీస్మపు నీళ్ల వద్ద మనము చేసిన నిబంధనను జ్ఞాపకముంచుకొనుటకు కూడ సబ్బాతు పరిపూర్ణమైన సమయము. మనతో ఉన్న మన సహోదర, సహోదరీల మధ్య విశ్వాసమును మరియు ప్రేమను నిర్మించుటకు, ఒక తరగతి లేక కోరములో హృదయపు పూర్ణ ఉద్దేశముతో పాల్గొనుటను ఆ వాగ్దానము నెరవేర్చుట కలిపియుండవచ్చు. ఆ వాగ్దానము మీ పిలుపులను సంతోషముగా నెరవేర్చుటను కలిపియుండును.

భౌంటిఫుల్ యూటాలో పరిచారకుల కోరమును, అదేవిధంగా ఐడహోలో సండేస్కూలు తరగతిని అనేక ఆదివారములు నేను బోధించినందుకు నేను కృతజ్ఞతను కలిగియున్నాను. మరియు నర్సరిలో నా భార్యకు సహాయకునిగా నేను సేవ చేసిన సమయములు కూడా నాకు గుర్తున్నాయి, అక్కడ నా ముఖ్యమైన పని బొమ్మలను ఇవ్వటం, మరియు వాటిని ఏరటం.

సంవత్సరాల క్రితం పరలోక తండ్రి యొక్క పిల్లల జీవితాలలో ప్రభువు కొరకు నా సాధారణమైన సేవ ముఖ్యమైనదని ఆత్మ ద్వారా నేను గుర్తించాను. నా ఆశ్చర్యమునకు, వారిలో కొందరు గుర్తుంచుకున్నారు మరియు ఆ సబ్బాతు దినములలో బోధకుని కొరకు వారికి సేవ చేయుటకు అనుభవములేని ప్రయత్నాలకు నాకు కృతజ్ఞత తెలిపారు.

కొన్నిసార్లు సబ్బాతున ఇవ్వబడిన మన స్వంత సేవ యొక్క ఫలితాలను మనము తరచుగా చూడలేనట్లుగా, ప్రభువు యొక్క

ఇతర సేవకుల పెరిగే మార్పుల ఫలితమును మనము చూడలేకపోవచ్చు. కాని ప్రభువు తన విశ్వాసులు మరియు వినయముగల సేవకుల ద్వారా తన రాజ్యమును నెమ్మదిగా మరియు మహిమకరమైన వెయ్యేళ్ళపాటు భవిష్యత్తు వైపు తక్కువ ఆర్భాటముతో నిర్మిస్తున్నాడు. ఎదుగుచున్న వైభవమును చూచుటకు పరిశుద్ధాత్మ అవసరము.

చిన్న న్యూజెర్సీ బ్రాంచిలో కేవలము కొందరు సభ్యులు, మరియు నా స్వంతది, ఒకే కుటుంబముతో సంస్కార సమావేశాలకు వెళ్ళుతూ నేను పెరిగి పెద్దవాడయ్యాను. డెబ్భై ఐదు సంవత్సరాల క్రితం, పెన్సిల్వేనియా మరియు న్యూజెర్సీలో సంఘము కట్టిన మేము వెళ్ళగల ఏకైక భవనములో ఫిలాడెల్ఫియాలో నేను బాప్తీస్మము పొందాను. అయినప్పటికిని, ప్రిన్సిటన్‌లో అప్పుడు ఒక చిన్న బ్రాంచి ఉన్నచోట, ఇప్పుడు రెండు వార్డులున్నాయి. మరియు కేవలము రెండు రోజుల క్రితము, ఫిలడెల్ఫియా పెన్సిల్వేనియా దేవాలయము యొక్క సమర్పణకు ముందు ఒక వేడుకలో వేలమంది యౌవనులు ప్రదర్శించారు.

యువకునిగా, నేను న్యూ మెక్సికో, అల్‌బక్యుర్క్యులో ఏకైక సంఘ భవనములో ఆదివారములు మేము ఆరాధించు చోట, జిల్లా మిషనరీగా పిలవబడ్డాను. ఈరోజు అక్కడ ఒక దేవాలయము మరియు నాలుగు స్టేకులున్నాయి.

మస్సాచుసెట్స్, కేంబ్రిడ్జ్‌లో పాఠశాలకు వెళ్ళుటకు నేను అల్‌బక్యుర్క్యు వదిలాను. అక్కడ ఒక సంఘ భవనము మరియు జిల్లా ఉన్నది అది మస్సాచుసెట్స్ మరియు రాడి ద్వీపములో చాలా భాగము విస్తరించబడింది. ఎక్కువగా చిన్న అద్దె భవనాలు లేక క్రొత్తగా చేయబడిన చిన్న గృహాలలో, చిన్న బ్రాంచీలలో సంస్కార సమావేశాలకు అందమైన దేశము యొక్క కొండలలో ప్రయాణించాను. ఇప్పుడు బెల్‌మాంట్‌లో దేవుని యొక్క పరిశుద్ధ దేవాలయము మరియు స్టేకులున్నాయి, అవి దేశవ్యాప్తంగా విస్తరించబడినవి.

అప్పుడు నేను స్పష్టముగా చూడలేనిది ఏమిటంటే ఆ చిన్న సంస్కార సమావేశాలలో జనులపై ప్రభువు తన ఆత్మను క్రుమ్మరిస్తున్నాడు. నేను దానిని భావించగలిగాను, కాని ఆయన రాజ్యమును కట్టుటకు మరియు మహిమపరచుటకు ప్రభువు యొక్క ఉద్దేశ్యముల సమయము మరియు ఎంత మేరకు నేను చూడలేకపోయాను. బయల్పాటు ద్వారా, ఒక ప్రవక్త చూసాడు మరియు ఇప్పుడు మనకై మనము చూడగల దానిని వ్రాసాడు. మన సంఖ్యల మొత్తము గొప్పగా ఉండదు, కాని పెరిగే మార్పుల వెలుగు చూడదగిన దృశ్యము.

"మరియు ఇది జరిగెను, నేను దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క సంఘమును చూచితిని. . . .

"మరియు ఇది జరిగెను, నీఫైయను నేను భూతలమంతటిపైన చెదరియున్న గొఱ్ఱెపిల్ల యొక్క సంఘము యొక్క పరిశుద్ధులపైన మరియు ప్రభువు యొక్క నిబంధన జనులపైన, దేవుని యొక్క గొఱ్ఱెపిల్ల యొక్క శక్తి దిగివచ్చుట చూచితిని; మరియు వారు గొప్ప మహిమలో పరిశుద్ధతను మరియు దేవుని యొక్క శక్తిని ఆయుధములుగ ధరించుకొని యుండిరి."[6]

ఈ యుగములో, మన ముందున్న పరిస్థితి మరియు అవకాశములను గూర్చి అదేవిధమైన ప్రవచనాత్మక వివరణ సిద్ధాంతము మరియు నిబంధనలలో వ్రాయబడింది.

"తండ్రి తన స్వహస్తములో కలిగియున్న గొప్ప దీవెనలు ఎలా ఉన్నవో మరియు మీ కొరకు సిద్ధపరిచాడో మీరింకా గ్రహించలేదు;

"ఇప్పుడు మీరు అన్ని విషయాలు భరించలేరు; అయినప్పటికిని, సంతోషించుడి, ఏలయనగా మార్గము వెంబడి నేను మిమ్మల్ని నడిపిస్తాను. రాజ్యము మీది మరియు దానిలోని దీవెనలు మీవగును.

"కృతజ్ఞతతో అన్ని విషయాలను స్వీకరించువారు, మహిమకరముగా చేయబడతారు; మరియు ఈ భూమి యొక్క విషయాలు అతడికి చేర్చబడతాయి, వందల రెట్లు కూడ, అవును, మరి ఎక్కువగా."[7]

దీవెనల కొరకు మరియు సంఘమంతటా అభివృద్ధి చెందుతున్న దేవుని ప్రేమ కొరకు ఎక్కువగుచున్న కృతజ్ఞత యొక్క మార్పును నేను అనుభూతి చెందాను. అది సమయాలు మరియు స్థలములలో, వారి విశ్వాసము యొక్క శ్రమలున్న చోట, కొనసాగుటకు సహాయము కొరకు దేవునిని వేడుకోనాల్సిన చోట, సంఘ సభ్యుల మధ్య వేగవంతమైనట్లు కనబడుచున్నది.

క్రూరుడైన అమ్యులన్ క్రింద ఆల్మా జనుల వీపులపై భరించుటకు వారికి చాలా భారమైన బరువులను ఉంచి వారికి చేసినట్లుగా, మనము ప్రయాణిస్తున్న సమయాలు వాటిలో కఠినమైన శ్రమలను కలిగియుంటాయి.

"మరియు ఇది జరిగెను, ప్రభువు యొక్క స్వరము వారి శ్రమలయందు వారికి ఇట్లు చెప్పుచూ వచ్చెను; మీ తలలు పైకెత్తుడి మరియు మంచి ఓదార్పును పొందుడి. ఏలయనగా మీరు నాతో చేసిన నిబంధనను నేనెరుగుదును మరియు వారిని దాస్యములో నుండి విడిపించెదను.

"మరియు మీ భుజములపై నున్న భారములను నేను సడలించెదను. అందువలన మీరు దాస్యములో ఉన్నప్పుడు, కూడ మీరు వాటిని మీ వీపులపైన కూడ తెలుసుకొనరు మరియు ఇక మీదట మీరు నాకు సాక్షులుగా నిలబడునట్లు మరియు నేను ప్రభువైన దేవుడను నా జనులను వారి యొక్క శ్రమలలో దర్శించుదునని మీరు నిశ్చయముగా తెలుసుకొనునట్లు నేను దీనిని చేసెదను.

"మరియు ఇప్పుడు ఇది జరిగెను, ఆల్మా మరియు అతని సహోదరులపైన ఉంచబడిన భారములు తేలిక చేయబడెను. మరిముఖ్యముగా వారు తమ భారములను సునాయాసముగా భరించునట్లు ప్రభువు

వారిని బలపరచెను మరియు వారు సంతోషముగాను మరియు సహనముతోను ప్రభువు యొక్క చిత్తమంతటికి లోబడిరి.”[8]

మనము దేవుని యొక్క నిబంధనలు పాటించినప్పుడల్లా, ప్రత్యేకంగా అది కష్టమైనప్పుడు, ఆయన ఇంతకు ముందు మనకోసం చేసిన దాని కొరకు మన కృతజ్ఞతగల ప్రార్థనలు వినియున్నాడు మరియు విశ్వాసముగా సహించుటకు బలము కొరకు మన ప్రార్థనకు జవాబిచ్చాడని మీరు మరియు నేను సాక్షులుగా ఉన్నాము. మరియు ఒకసారి కంటె ఎక్కువగా ఆయన మనల్ని సంతోషముగా అదేవిధంగా బలముగా చేసాడు.

ముందుంచబడిన శ్రమల కొరకు మిమ్మల్ని మీరు మరియు ఇతరులను బలపరచుటకు మరియు మీరు కృతజ్ఞతను రుజువు చేయుటకు ఈ సబ్బాతు దినమున జీవించి ఆరాధించుటకు మీరేమి చేయగలరని మీరు ఆశ్చర్యపడుతూ ఉండవచ్చు.

దేవుడు మీకోసం చేసిన సమస్తము కొరకు కృతజ్ఞతగల వ్యక్తిగత మరియు కుటుంబ ప్రార్థనతో ఈరోజే మీరు ఆరంభించవచ్చు. ఆయనకు మరియు ఇతరులకు సేవ చేయుటకు మీరేమి చేయాలని ప్రభువు కోరుచున్నరో దానిని తెలుసుకొనుటకు మీరు ప్రార్థించగలరు. ప్రత్యేకంగా, ప్రభువు మీరు వెళ్ళాలని కోరిన వారు ఎవరైనా ఒంటరిగా ఉన్న లేక అవసరతలో ఉన్న ఎవరో ఒకరి గురించి మీతో చెప్పుటకు పరిశుద్ధాత్మను కలిగియుండుటకు మీరు ప్రార్థించవచ్చును.

మీ ప్రార్థనలు జవాబివ్వబడతాయని నేను మీకు వాగ్దానమివ్వగలను, మరియు మీరు పొందు జవాబులపై మీరు పనిచేసినప్పుడు, సబ్బాతులో సంతోషమును మీరు కనుగొంటారు మరియు మీ హృదయము కృతజ్ఞతతో ఉప్పొంగును.

తండ్రియైన దేవుడు మిమ్మల్ని ఎరుగును మరియు ప్రేమిస్తున్నారని నేను సాక్ష్యమిస్తున్నాను. ప్రభువైన యేసు క్రీస్తు, రక్షకుడు మీకొరకు ప్రేమతో మీ పాపముల కొరకు ప్రాయశ్చిత్తమును చేసాడు. వారు ప్రవక్త జోసఫ్ స్మిత్‌కు ప్రత్యక్షమైనప్పుడు, వారు అతడి పేరును ఎరిగినట్లుగా వారు, తండ్రి మరియు కుమారుడు మీ పేరును ఎరుగుదురు. ఇది యేసు క్రీస్తు యొక్క సంఘమని మరియు దేవునితో మీరు చేయు మరియు క్రొత్తగా చేయు నిబంధనలను ఆయన గౌరవిస్తాడని నేను సాక్ష్యమిస్తున్నాను. రక్షకుని వలె ఎక్కువగా మారుటకు మీ స్వభావము మారును. శోధనకు వ్యతిరేకంగా మరియు సత్యము గురించి అనుమానపు భావనలకు వ్యతిరేకంగా మీరు పటిష్టపరచబడతారు. మీరు సబ్బాతున సంతోషము కనుగొంటారు. ప్రభువైన యేసు క్రీస్తు నామములో మీకు వాగ్దానమిస్తున్నాను, ఆమేన్.

**వివరణలు**


1. సిద్ధాంతము మరియు నిబంధనలు 59 చూడుము.
2. సిద్ధాంతము మరియు నిబంధనలు 59:5, 7–8.
3. సిద్ధాంతము మరియు నిబంధనలు 59:21.
4. “Count Your Blessings,” *Hymns*, no. 241.
5. మొరోనై 4:3; 5:2; సిద్ధాంతము మరియు నిబంధనలు 20:77, 79.
6. 1 నీఫై 14:12, 14.
7. సిద్ధాంతము మరియు నిబంధనలు 78:17–19. వివరణ చేర్చబడింది.
8. మోషైయ 24:13–15.

# మన కాలము కొరకు బోధనలు

వరకు, నాలగవ ఆదివారపు మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజ పాఠములు 2016 అక్టోబరు సర్వసభ్య సమావేశములోని ఒకటి లేక ఎక్కువ ప్రసంగములనుండి సిద్ధపరచబడును. 2017 ఏప్రిల్‌లో, ప్రసంగములు ఏప్రిల్ లేక అక్టోబరు సర్వసభ్య సమావేశమునుండి ఎంపిక చేయబడవచ్చు. స్టేకు మరియు జిల్లా అధ్యక్షులు తమ ప్రాంతాలలో ఏ ప్రసంగాలు ఉపయోగించాలో ఎంపిక చేస్తారు, లేక వారు ఈ బాధ్యతను బిషప్పులు మరియు బ్రాంచి అధ్యక్షులకు అప్పగించవచ్చు.

**conference.lds.org** వద్ద ప్రసంగములు అనేక భాషలలో లభ్యమగును.

© 2016 by Intellectual Reserve, Inc. చే అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/15. అనువాద ఆమోదము 6/15.
Translation of *First Presidency Message, November* యొక్క అనువాదము. Telugu. 12871 421.



**అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ చేత**

# సంతోషమునకు ఒక పరిపూర్ణమైన మార్గము

మన కొరకు మన తండ్రి యొక్క ప్రణాళిక గొప్ప వరమని నేను సాక్ష్యమిస్తున్నాను. శాంతి మరియు సంతోషమునకు అది ఒక పరిపూర్ణమైన మార్గము.

నా ప్రియమైన సహోదర, సహోదరిలారా, ఇక్కడ సమావేశ కేంద్రము మరియు ప్రపంచమంతటా ఉభయులకు, ఈ ఉదయమున నా ఆలోచనలు మీతో పంచుకొనే అవకాశము కొరకు నేనెంత కృతజ్ఞత కలిగియున్నాను.

1964 జూలైలో, యాభై-రెండు సంవత్సరాల క్రితం, న్యూయార్క్‌లో ప్రపంచ ఫెయిర్ ఆతిథ్యమివ్వబడిన సమయమందు అక్కడ నాకొక ప్రత్యేకమైన పని ఉన్నది. ఒక ప్రాతఃకాల ఉదయమున, నేను ఫెయిర్ వద్ద మోర్మన్ గుడారమును సందర్శించాను. అప్పటినుండి సంఘ మహాకావ్యముగా మారిన రక్షణ యొక్క ప్రణాళిక చిత్రము, సంతోషము కొరకు మానవుని అన్వేషణ అనే సంఘ సినిమాను ప్రదర్శించుటకు కాస్త ముందు చేరుకున్నాను. బహుశా 35 సంవత్సరాలు వయస్సుగల యువకుని ప్రక్కన నేను కూర్చొన్నాను. మేము క్లుప్తంగా మాట్లాడుకున్నాము. అతడు మన సంఘ సభ్యుడు కాదు. తరువాత లైట్లు మసక చేయబడ్డాయి, మరియు ప్రదర్శన ప్రారంభమైంది.

అతడు తీక్షణమైన మరియు విశ్వవ్యాప్తమైన ప్రశ్నలను అడిగినప్పుడు, మేము వ్యాఖ్యాత యొక్క స్వరమును విన్నాము: "నేను ఎక్కడ నుండి వచ్చాను? ఇక్కడ నేను ఎందుకున్నాను? ఈ జీవితమును విడిచివెళ్ళినప్పుడు నేను ఎక్కడికి వెళతాను?" జవాబులను వినుటకు చెవులన్నీ అమితంగా ప్రయాసపడ్డాయి, మరియు కళ్ళన్నీ చిత్రీకరించబడిన దృశ్యములపై స్థిరముగా ఉంచబడినవి. భూమిమీద మన ఉద్దేశ్యము యొక్క వివరణతోపాటు, మన మర్త్య జీవితమునకు ముందు జీవితమును గూర్చి ఒక వివరణ ఇవ్వబడింది. ఒక వృద్ధ తాత ఈ జీవితమును విడిచి వెళ్ళి తనకంటె ముందు ఆత్మ లోకములోనికి వెళ్ళిన ప్రియమైన వారితో తిరిగి ఏకమయ్యే మనస్సున హత్తుకొనే చిత్రణను మేము ప్రత్యక్షంగా చూసాము.

మన కొరకు మన పరలోక తండ్రి యొక్క ప్రణాళికను గూర్చి ఈ అందమైన చిత్రము యొక్క ముగింపులో, సమూహము మౌనంగా బయటకు వెళ్ళారు, అనేకమంది స్పష్టంగా చిత్రము యొక్క సందేశముచేత తాకబడ్డారు. నా ప్రక్కన కూర్చొన్న యౌవనస్తుడు పైకి లేవలేదు. ప్రదర్శనను నీవు ఆనందించావా అని నేను అతడిని అడిగాను. అతడి నొక్కిచెప్పిన జవాబు: "ఇది సత్యము!"

మన సంతోషము మరియు మన రక్షణ కొరకు మన తండ్రి యొక్క ప్రణాళిక, ప్రపంచమంతటా మన మిషనరీలచేత పంచబడును. ఈ దైవిక సందేశమును విన్నవారందరూ దానిని అంగీకరించి మరియు దానిని హత్తుకొనరు. అయినప్పటికిని, ప్రతీచోట పురుషులు మరియు స్త్రీలు, న్యూయార్క్ ప్రపంచ ఫెయిర్ వద్ద నా యౌవన స్నేహితుని వలె, దాని సత్యమును గుర్తిస్తారు, మరియు ఇంటికి వారిని సురక్షితంగా నడిపించు బాటపై వారు తమ పాదములను నిలిపారు. వారి జీవితాలు శాశ్వతంగా మార్చబడ్డాయి.

ప్రణాళికకు ముఖ్యమైనవారు, మన రక్షకుడైన, యేసు క్రీస్తు. ఆయన ప్రాయశ్చిత్త త్యాగము లేకుండా, అంతా కోల్పోవలసి ఉండును. అయినప్పటికిని, ఆయన మరియు ఆయన మిషనుయందు విశ్వసించుట మాత్రమే సరిపోదు. మనము,

పనిచేయాలి, నేర్చుకోవాలి, పరిశోధించాలి మరియు ప్రార్థన చేయాలి, పశ్చాత్తాపపడాలి, మరియు మెరుగుపరచుకోవాల్సిన అవసరమున్నది. మనము దేవుని చట్టములను తెలుసుకొని వాటిని జీవించాలి. మనము ఆయన రక్షించే విధులను పొందాలి. ఆవిధంగా చేయుట ద్వారా మాత్రమే మనము నిజమైన, శాశ్వతమైన సంతోషమును పొందగలము.

మనము సత్యమును కలిగియుండుటకు దీవించబడ్డాము. మనము సత్యమును పంచుకొనుటకు ఆదేశించబడ్డాము. తండ్రి మనకొరకు కలిగియున్న సమస్తమునకు మనము అర్హులగునట్లు మనము సత్యమును జీవిద్దాము. ఆయన మన ప్రయోజనము కొరకు తప్ప దేనిని చేయడు. "ఇది నా కార్యము మరియు నా మహిమ—మనుష్యుని యొక్క అమర్త్యత్వమును మరియు నిత్య జీవమును తెచ్చుట,"[1] అని ఆయన మనతో చెప్పారు.

నా ఆత్మ యొక్క లోతులనుండి, మరియు సమస్త వినయముతో, మన కొరకు తండ్రి యొక్క ప్రణాళిక గొప్ప వరమని నేను సాక్ష్యమిస్తున్నాను. ఇక్కడ మరియు రాబోయే లోకములో శాంతిని మరియు సంతోషమునకు ఇది ఒక పరిపూర్ణమైన మార్గము.

సహోదర, సహోదరిలారా, నేను ముగిస్తున్నప్పుడు, మీతో నా ప్రేమ మరియు దీవెనను వదలుచున్నాను, మరియు దీనిని నేను మన రక్షకుడు మరియు మన విమోచకుడైన, యేసు క్రీస్తు నామములో చేస్తున్నాను, ఆమేన్.

**వివరణ**

1. మోషే 1:39.

© 2016 by Intellectual Reserve, Inc. చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము 6/15. అనువాద ఆమోదము6/15.
Translation of *Visiting Teaching Message, November* యొక్క అనువాదము. Telugu. 12871 421.